క్లుప్తంగా

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న యువత

విజయనగరం: నగరంలోని కొత్త అగ్రహారం రోటరీ బ్లడ్ బ్యాంక్‌లో సోమవారం నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. సెట్విజ్, గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్, ఎస్కే డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 50 మంది యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. శారద సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుడిశ వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం నిర్వహించిన శిబిరంలో రక్తదానం చేసిన యువతను సెట్విజ్ మేనేజర్ జి.శ్రీనివాసరావు అభినందించి, సరిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు డి.ఉమాబాలాజీ, క్లబ్ ప్రతినిధులు ఎం.అనిల్‌కుమార్, సూర్యలక్ష్మి, జ్యోతి బచావత్, జి. శివకుమార్, సెట్విజ్ సిబ్బంది ఎ. దుర్గాప్రసాద్, అబ్దుల్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించకపోతే పోరాటం తప్పదు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాశ్

విజయనగరం పూల్‌బాగ్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు, సూపర్‌వైజర్లకు జీతాలు చెల్లించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాశ్ హెచ్చరించారు. సోమవారం స్థానిక అమర్‌భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్ ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్. రంగరాజు, పురం అప్పారావు, బి. గౌరినాయుడు, కె. పాపారావు, బి. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఒమ్మిలో అన్నదానం



అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని ఒమ్మి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా సోమవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. సమీప గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల స్వచ్ఛభారత్



టెక్కలిలో అవగాహన ర్యాలీ చేపడుతున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని టెక్కలిలో గల సెంచూరియన్ విశ్వ విద్యాలయ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సోమవారం గ్రామంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ, కేంద్ర మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు స్వచ్ఛభారత్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు శ్రావణి, నారాయణ, హేమసుందర్, సన్నీడియోల్, తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు పత్రాల పరిశీలన



భూహక్కు పత్రాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యకుమారి

పూసపాటిరేగ: మండలంలోని నడిపల్లిలో నూతనంగా మంజూరైన భూహక్కు పత్రాలను ఆర్డీఓ సూర్యకుమారి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూమి కలిగి భూసర్వే పూర్తయిన రైతులందరికీ భూహక్కు పత్రాలు మంజూరైనట్లు చెప్పారు. మండల పరిధిలోని పది గ్రామాల రైతులకు భూహక్కు పత్రాలు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇ. భాస్కరరావు, గ్రామస్తులు ఎల్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు చెల్లూరులో వైద్యశిబిరం

విజయనగరం రూరల్: ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా చెల్లూరులో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంటా వెంకటరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ పరిధిలోని రోగులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అలాగే మండల శాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

భవిష్యత్ తరాలకు మార్గదర్శి మహాత్మా గాంధీ

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- ఐటీఐ కళాశాలలో గాంధీ కాంస్య విగ్రహావిష్కరణ
- వాడవాడలా గాంధీ జయంతి..



విజయనగరం ఫోర్ట్: గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేస్తున్న డాక్టర్ భావన, విక్రమ్



విజయనగరం: ఐటీఐ కళాశాల ప్రాంగణంలో మహత్ముని కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు



భోగాపురం: మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు



విజయనగరం క్రైమ్: గాంధీ విగ్రహానికి పూలమాలేస్తున్న జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్



విజయనగరం: మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చిన్న శ్రీను సోల్జర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర



నెల్లిమర్ల రూరల్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సెంచూరియన్ వీసీ పీకే మహంతి



విజయనగరం: మహాత్మా గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, తదితరులు



విజయనగరం అర్బన్: విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ లింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి

విజయనగరం: జాతిపిత మహాత్మా గాంధీ భవిష్యత్ తరాలకు మార్గదర్శిలాంటి వారని, ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వీటీ అగ్రహారంలో ఉన్న పారిశ్రామిక శిక్షణ కేంద్రం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించి నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, ఐటీఐ ప్రాంగణంలో గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ గిరి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు జి. ఈశ్వర్‌కౌశిక్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సలహ మండలి డైరెక్టర్ సంగంరెడ్డి బంగారునాయుడు పాల్గొన్నారు.

అహింసతోనే శాంతియుత సమాజం..

విజయనగరం క్రైమ్: సమాజంలో శాంతియుత స్థాపనకు మహత్ముడు చూపిన అహింసా మార్గం, సెక్యులరిజమన్నవి ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన మార్గాలని జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎస్.వెంకటరావు, ఏఆర్ డీఎస్పీ యూనివర్స్, విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు, దిశా డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బీ సీఐలు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పోలీసు శిక్షణ కళాశాలలో ప్రిన్సిపాల్ టి. ఆనందబాబు ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎస్. ఈశ్వరరావు, తదితరులు కన్యకా పరమేశ్వరీ ఆలయం వద్దనున్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, సుబ్బారావు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో ...

విజయనగరం అర్బన్: పట్టణంలోని వివిధ విద్యాసంస్థల్లో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా జరిగింది. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి డీఈఓ. బి.లింగేశ్వరరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మహారాజా సంస్కృత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో గాంధీ విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జనార్దననాయుడు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుభ, అధ్యాపకులు డాక్టర్ సీహెచ్.ఉమామహేశ్వరరావు, తదితరులు పూలమాలలు వేశారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

విజయనగరం ఫోర్ట్: మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన అన్నారు. స్థానిక డీసీఎంఎస్ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అవనాపు విక్రమ్, రాఘవులు, సూరప్పడు, మద్దిల అప్పలనాయుడు, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

మహత్ముని స్ఫూర్తితో..

విజయనగరం: మహాత్మా గాంధీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని చిన్న శ్రీను సోల్జర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర అన్నారు. విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని ధర్మపురిలో గల వివేకానంద రోటరీ క్లబ్ లైబ్రరీ ప్రాంగణంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతి, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా..

నెల్లిమర్ల మండలంలోని సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో వీసీ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ మువ్వల లక్ష్మణరావు.. కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ విజయలక్ష్మి.. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయం, జరజాపుపేటలో.. భోగాపురం పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు..డెంకాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు.. పూసపాటిరేగ మండలం పసపాంలో సర్పంచ్ వాళ్లె చినతల్లి..సైనిక పాఠశాలలో ప్రిన్సిపాల్, గ్రూప్ కెప్టెన్ ఎస్ఎస్ శాస్త్రి, వినోద్‌బాబు, విశ్రాంత కమోడోర్ వినోద్‌బాబు ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఘనంగా నిర్వహించారు.



విజయనగరం రూరల్: గాంధీజీ, ఎల్‌బీ శాస్త్రి చిత్ర పటాలకు పూలమాలలు వేస్తున్న విశ్రాంత కమోడోర్ వినోద్‌బాబు, తదితరులు



విజయనగరం ఫోర్ట్: గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న విద్యుత్‌శాఖ ఎస్ఈ లక్ష్మణరావు



నెల్లిమర్ల: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రామారావు, సిబ్బంది



డెంకాడ: మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ వాసుదేవరావు, తదితరులు



పూసపాటిరేగ: పసపాంలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ చినతల్లి, తదితరులు

అవగాహనతోనే ప్రమాదాల నివారణ

- విద్యుత్‌శాఖ విజయనగరం రూరల్ ఈఈ సురేష్‌బాబు



మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ విజయనగరం రూరల్ ఈఈ సురేష్‌బాబు

డెంకాడ: అవగాహన, అప్రమత్తతతోనే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని విద్యుత్‌శాఖ విజయనగరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.సురేష్‌బాబు అన్నారు. విద్యుత్ భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా డెంకాడ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ వర్కర్లు, వినియోగదారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ లైన్ల కింద చెట్ల కొమ్మలను తొలగించేటప్పుడు విద్యుత్ సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరన్నారు. తెగిపడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదన్నారు. రబ్బరుతో ఉన్న జీఐ వైర్‌ను మాత్రమే వాడాలన్నారు. పొలాల్లో విద్యుత్ కంచెలు వేయరాదని సూచించారు. వర్షం పడుతున్న సమయంలో స్తంభాలను తాకరాదన్నారు. విద్యుత్ పోల్‌కు ఆనుకుని నిర్మాణాలు చేయారాదని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా విద్యుత్ షాక్‌కు గురైతే నేరుగా ముట్టుకోకుండా కరెంటు షాక్‌కు కారణమైన విద్యుత్‌ను ఆపేసిన తర్వాత ఆ వ్యక్తిని పక్కకు తీసి ప్రాథమిక చికిత్స అందించాలని సూచించారు. కార్యక్రమంలో భోగాపురం ఏడీఏ కేఎస్‌పీ కుమార్, ఏఈ పి.అప్పలస్వామినాయుడు, విద్యుత్ అధికారులు, కాంట్రాక్ట్ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: నాలుగేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన లబ్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుకెళ్లాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన 'ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమంపై మండల స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిపాలనలో తన తండ్రి దివంగత నేత రాజశేఖరరెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే.. ఆయన తనయుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ ఎంతమంది కలిసి వచ్చినా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయాన్ని అడ్డుకోలేరన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఐడీ అధికారులు పూర్తి సాక్ష్యాధారాలతో చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేశారని చెప్పారు. తప్పు చేసినవారు ఎంతటివారైనా శిక్ష అనుభవించక తప్పదన్నారు. రాజమండ్రి జైలులో ములాఖత్ పేరుతో చంద్రబాబును జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కలిసి ప్యాకేజీ కుదుర్చుకున్నాడని ఆరోపించారు. వార్డు మెంబర్‌గా కూడా గెలువలేని పవన్‌కల్యాణ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుదామని చెప్పి వారాహియాత్ర పేరుతో పిచ్చెక్కి తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సువర్ణ పాలన కొనసాగాలంటే మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అక్టోబర్ 11 నుంచి నవంబర్ 11 వరకు నెల రోజుల పాటు జేసీఎస్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజా ప్రతినిధులందరూ కలిసి సచివాలయాల సందర్శన ద్వారా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు అవిష్కరణ, వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడం, గ్రామ, వార్డు పెద్దలతో డిన్నర్, రాత్రి బస వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, పడాల భాను, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, కొమ్మూరు సుభోషణరావు, పిడుగు రాంబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



నరసింహులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: మండలంలోని ముక్కాం గ్రామానికి చెందిన రాష్ట్ర మత్స్యశాఖ డైరెక్టర్ మైలిపల్లి నరసింహులు కుటుంబాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సోమవారం పరామర్శించారు. నరసింహులు తల్లి నరసయ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముక్కాం వెళ్లి ముందుగా నరసయ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారులు నరసింహులు, అప్పలకొండలతో మాట్లాడారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, వాసుపల్లి రేయ్యుడు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రోటరీ క్లబ్ సెంట్రల్ యువజన మాసోత్సవాలు



రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న ప్రతినిధులు

విజయనగరం టౌన్: రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న నవతరోత్సవ్ - 2023 ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. స్థానిక ఎస్‌వీఎన్ లేక్ ప్యాలెస్‌లో ఉడుత్తు రాజేష్, అరుణ్ ఆధ్వర్యంలో జరిగిన ముగింపు ఉత్సవానికి రోటరీ అంతర్జాతీయ జిల్లా 3020 గవర్నర్ రావూరి సుబ్బారావుమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్లబ్ తరఫున సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని సూచించారు. ముందుగా క్లబ్ సభ్యులు అశోక్ , మనోజ్‌ల ఆధ్వర్యంలో వందమంది రక్తదానం చేశారు. వీఎస్.కిరణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల వసతిగృహానికి 200 పరుపులు పంపిణీ చేశారు. టీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో 30 మంది నిరుపేద మహిళలకు కుట్టు మెషీన్లు.. మడిపల్లి రామారావు ఆధ్వర్యంలో నలుగురు అంధ విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికత కలిగిన విజన్ కళ్లద్దాలు.. రవ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సేవా విభాగంలో రోటరీ ఫౌండేషన్‌కు 15 వేల అమెరికన్ డాలర్ల ఆర్థిక సాయం.. జయకృష్ణ ఆధ్వర్యంలో పల్స్ పోలియో నివారణకు మూడు లక్షల రూపాయల విరాళం అందజేశారు. అదేవిధంగా గొడవర్తి జగదీష్ ఆధ్వర్యంలో ఒకేషనల్ సర్వీసులో భాగంగా మాన్సాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ లక్ష్మీపతిరాజు దంపతులకు ఘనంగా సత్కరించారు. నవతరోత్సవ్‌లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన 500 మందికి రెయ్యి శంకర్‌రెడ్డి, అశోక్‌లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రోటరాక్ట్ క్లబ్, ఇన్నర్ వీల్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

విజయనగరం: ప్రజలకు వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ వైద్యుడు మాటూరు సతీష్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా క్వీన్ ఎన్ఆర్ఐ హాస్పిటల్ నిర్వహణలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, వాసవీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య శిబిరాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్ మాట్లాడుతూ, ఈ శిబిరం ఏర్పాటు చేయడానికి సహకరించిన ఎన్ఆర్ఐ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. న్యూరో, డెంటల్, జనరల్ వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ ఆలవెల్లి శేఖర్, ప్రాజెక్ట్ చైర్మన్ మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, సంఘ కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి ఏవీఎస్ కుమార్, గుంపిన నారాయణరావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు పేర్ల రమ్య, పీవీ కుమారి, వనిత విజయం అధ్యక్షురాలు పలుకూరి ప్రభ, ఇందిరా, శ్రీ వాసవీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి పేర్ల సీతారామయ్య శెట్టి, క్వీన్స్ ఎన్ఆర్ఐ సిబ్బంది కట్టమూరి మధు, మోహన్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాలి..

- సీనియర్ జర్నలిస్టులు



గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

విజయనగరం అర్బన్: పవిత్రమైన జర్నలిజం వృత్తిని గాడి తప్పిస్తున్న పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో 'సేవ్ జర్నలిజం' అనే అంశంపై సోమవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే కృషి చేస్తుంటే కొంతమంది జర్నలిస్టులు దిగజారి ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేషన్ మంజూరులో కూడా అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వనీయకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులన్నీ మారాలని ఆకాంక్షించారు. సంఘం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ఎస్‌వీ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పంచాది అప్పారావు, మహాపాత్రి, రాము, సీనియర్ జర్నలిస్టులు గాలిదేవర వర ప్రసాద్, ఎలిశెట్టి సురేష్‌కుమార్, వీఎంఎల్ లక్ష్మణరావు, విజయభాస్కర్, సముద్రాల నాగరాజు, శ్రీనివాసరావు, శర్మ, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

విజయనగరం క్రైమ్: అనధికారంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపుపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మద్యం అమ్మకాలు జరగకుండా పకడ్బందీగా ఆదేశాలు జారీచేశారు. అయితే లంకాపట్నం వద్ద ఒక వ్యక్తి ఏడు మద్యం సీసాలతో పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ తెలిపారు. దాడుల్లో సిబ్బంది గంగాధరుడు, రాము, చందు పాల్గొన్నారు.

లాల్ బహుదూర్ శాస్త్రి మహోన్నత వ్యక్తి



విజయనగరం పూల్‌బాగ్: నిరాడంబర జీవితం గడిపిన లాల్ బహుదూర్ శాస్త్రి మహోన్నత వ్యక్తని పలువురు వక్తలు అన్నారు. సోమవారం స్థానిక వీఎల్ఎస్ఎస్ లైబ్రరీలో శాస్త్రీజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జై జవాన్, జై కిసాన్ నినాద సృష్టికర్త శాస్త్రీజీ దేశాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో టీవీ దుర్గారావు, ఎస్కే బాషా, చింతా నాగేశ్వరరావు, ఎం. చంద్రకళాధర్, కె. రామారావు, వినయ్‌బాబు, ఈఎస్ఎస్ రాజు పాల్గొన్నారు.